# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం 28 మే 2025 | www.balagamtv.com | పేజీలు 4




## జూన్ 2 నుంచి రాజీవ్ యువ వికాసం పథకం మంజూరు పత్రాల పంపిణీ

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం ద్వారా యువతకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని ఈ

మిగితా 2వ పేజీలో

‘మేడ్ ఇన్ ఇండియా’

## ఉత్పత్తులను ప్రోత్సహించండి




- ప్రధాని నరేంద్ర మోదీ
- గుజరాత్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం 20వ వార్షికోత్సవ వేడుకలు

బలగం టీవి, గాంధీనగర్ బ్యూరో

ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం గుజరాత్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం 20వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. వేలాది నగర నివాసులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ సభను సందర్శిస్తూ, ప్రధాని మోదీ నివాసులకు ‘స్వదేశీ’ మంత్రం ఇచ్చి, దేశాన్ని ఆత్మనిర్భర్ (ఆత్మవిశ్వాసంతో స్వయం ఆధారిత) గా తీర్చిదిద్దేందుకు ‘వోకల్ ఫర్ లోకల్’ ప్రోత్సాహించమని పిలుపునిచ్చారు.

పాకిస్థాన్ ఆచరిస్తున్న ఉగ్రవాదం ఉద్దేశపూర్వక యుద్ధ వ్యూహమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్ ఆ వ్యూహాన్ని తిప్పికొట్టడానికి గట్టిగా బదులిస్తుందని స్పష్టం చేసారు. ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ముష్కరుల అంత్యక్రియలను పాక్ ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించిందని మోదీ దుయ్యబట్టారు. ఉగ్రవాదుల శవపేటికలపై పాక్ జాతీయజెండా కప్పటంతోపాటు సైన్యం సెల్యూట్ చేసినట్లు తెలిపారు. అందువల్ల పాక్ భూభాగం నుంచి జరుగుతున్న ఉగ్రవాదుల దాడులు పక్కా పథకం ప్రకారం వ్యూహాత్మకంగా చేస్తున్న యుద్ధమని ప్రధాని మోదీ ఆరోపించారు. గుజరాత్? పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ మేరకు మాట్లాడారు.‘ ఉగ్రవాదాన్ని ఇప్పటివరకు పరోక్షయుద్ధం అనేవారం. మే 6తర్వాత నాటి దృశ్యాలు చూసిన తర్వాత దీన్ని పరోక్షయుద్ధం కాదని అర్థమైంది. అందుకు కారణం ఉంది. ఉగ్రవాదుల 9 స్థావరాలను గుర్తించి కేవలం 22 నిమిషాల్లో ధ్వంసం చేయటం జరిగింది. ఈ సారి కెమెరాలు కూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఎందుకంటే మనవారే ఎవరైన సాక్ష్యం అడిగితే ఇవ్వటానికి. ఇప్పుడు మనం సాక్ష్యాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా అక్కడివారే ఇస్తున్నారు’ అని ప్రధాని మోదీ అన్నారు.

1947లో జరిగిన దేశ విభజన గురించి ప్రధాని మోదీ మాట్లాడారు. ‘1947లో భారత్?ను మూడు ముక్కలుగా చేశారు. అదే రోజు రాత్రి కశ్మీర్?పై మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. ఉగ్రవాదుల సాయంతోనే కశ్మీర్?లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ స్వాధీనం చేసుకుంది. సర్దార్ పటేల్ సలహాలను అంగీకరించి, ఆ రోజే ఉగ్రవాదలను చంపిఉంటే భారత్?లో గత 75 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలు ఉండేవి కాదు. శరీర ఆరోగ్యం ఎంత బాగున్నా ఒక ముళ్లు గుచ్చుకుంటే చాలు ఎప్పుడూ నొప్పి కలుగుతూనే ఉంటుంది. మేం ఆ ముళ్లను తొలగించాలని నిర్ణయించుకున్నాం’ అని ప్రధాని మోదీ తెలిపారు.

## ఘనంగా రాష్ట్రావతరణ వేడుకల నిర్వహణ



- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- వేడుకల సమన్వయ కమిటీ సమావేశం

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల సంబరాలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఈ వేడుకల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ కేంద్రంగా జిల్లాల్లో జూన్ 2న జరుగనున్న ఏర్పాట్లను సమీక్షించారు. జూన్ 2న సీఎం రేవంత్‌రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జెండా ఆవిష్కరణ, మార్చ్ ఫాస్ట్, ప్రసంగం, అధికారులకు మెడల్స్ పంపిణీ కార్యక్రమాలపై నిర్వహణ ప్రణాళికల్ని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రాల్లో ఇంచార్జి మంత్రులు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోను ఈ వేడుకలను నిర్వహించాలని చెప్పారు. రాష్ట్రావతరణ ఉత్సవాలకు అతిథులుగా జపాన్ మేయర్, మిస్ వరల్డ్ విజేతలు హాజరవుతారనీ, దీనికి సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల కోడ్ వల్ల గతేడాది ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించలేక పోయామనీ, ఈ సారి రాష్ట్ర కీర్తిని ప్రతిబింబించేలా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, రఘునందన్‌రావు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, పోలీస్ ఉన్నతాధి కారులు సీవీ ఆనంద్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఢిల్లీలో పద్మ పురస్కారాల ప్రదానోత్సవం





బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలో ‘పద్మ’ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేశారు. తాజాగా మరికొందరికి రెండో విడతలో అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సినీనటి శోభన పద్మభూషణ్ అందుకోగా.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, ఏపీ నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను అందుకున్నారు.కన్నడ నటుడు అనంత్ నాగ్ పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. ఈ ‘పద్మ’ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు.

## హైకోర్టుకు కొత్తగా ముగ్గురు జడ్జీలు

బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదిలీకి సుప్రీంకోర్టు జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం ప్రతిపాదించింది. మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు బదిలీ కొలీజియం ప్రతిపాదించింది. కర్నాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు బదిలీ ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని, తెలంగాణ హైకోర్టు జడ్జి సుజయ్ పాల్ కల్‌కత్తా హైకోర్టుకు బదిలీ కొలీజియం సిఫారసు చేసింది. కర్నాటక హైకోర్టుకు చెందిన జస్టిస్ వీ కామేశ్వరరావు ఢిల్లీ హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జమీర్ కలకత్తా హైకోర్టుకు, గౌహతి హైకోర్టుకు చెందిన జస్టిస్ మనాష్ రంజన్ పాఠక్ ఒడిశా హైకోర్టుకు, బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ నితిన్ వాసుదేయో సాంబ్రే ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రతిపాదించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాకు చెందిన

మిగితా 2వ పేజీలో



# అధికార యంత్రాంగాన్ని పరుగెత్తించాల్సిందే

- వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలి
- విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలి
- జిల్లాల ఇంచార్జీ మంత్రులు 29, 30 తేదీల్లో జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి
- జూన్ 1 నాటికి నివేదికలు అందజేయాలి
- నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్
- భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం తగదు
- రాష్ట్రంలో 90 శాతం ధాన్యం సేకరణ పూర్తి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో 15 రోజులు ముందుగానే రుతుపవనాలు ప్రవేశించడంతో వానాకాలం సీజన్‌లో పంటల సాగు విషయంలో రైతులకు అవసరమైన తక్షణ చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచడం, మిగిలిపోయిన చోట ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఇసుక అక్రమ రవాణా వంటి కీలకమైన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఇతర మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పలు సూచనలు చేశారు.

సీజన్ కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఆయా జిల్లాల ఇంచార్జీ మంత్రులు 29, 30 తేదీల్లో జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించి జూన్ 1 నాటికి నివేదికలు అందజేయాలని చెప్పారు. రాబోయే నెల రోజులు పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగెత్తించాల్సిందేనని స్పష్టం చేశారు.

గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, సేకరించిన ధాన్యంపై 48 గంటల్లో రైతులకు రూ. 12,184 కోట్లు చెల్లించినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 90 శాతం మేరకు ధాన్యం సేకరణ పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా కలెక్టర్లను అభినందించారు. అలాగే, రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించే విషయంలో అక్కడక్కడ ఇబ్బందిగా మారిన విషయాన్ని ప్రస్తావించి తీసుకోవలసిన చర్యలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 29 శాతం అధిక వర్షపాతం నమోదైందని, సీజన్ ముందుగా రావడంతో ప్రత్యేకంగా వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మిగిలిపోయిన చోట ధాన్యం సేకరణ విషయంలో కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలని, వానాకాలం సీజన్‌లో తీసుకోవలసిన చర్యలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఇసుక అక్రమ రవాణా నియంత్రణలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా తీసుకోవలసిన చర్యలను వివరించారు.

దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో ఈ ఏడాది 2.75 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి సాధించటం, రైతులు సాధించిన విజయమని సీఎం అన్నారు. 21 జిల్లాల్లో ధాన్యం సేకరణ విజయవంతంగా సాగగా, 12 జిల్లాల్లో అక్కడక్కడ ఆందోళనలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళితే ఈ సమస్యలన్నీ అక్కడికక్కడే పరిష్కారమవుతాయని సీఎం అన్నారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు పెద్దగా ప్రచారంలోకి వస్తున్నాయనీ, కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత ఆందోళనలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేసిన ఘటనను ఉదాహరించారు. అందుకే కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను దాచిపెట్టకుండా వెల్లడించాలని ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై విష ప్రచారం చేసే వారిపై కేసులు పెట్టేందుకు వెనుకాడ వద్దని సూచించారు.

వ్యవసాయ ప్రణాళికకు అనుగుణంగా రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాటిని బ్లాక్ మార్కెట్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడంతో పాటు నేర చరిత్ర ఉన్న వారిపై పీడీ యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఎంపిక చేసిన మండలాల్లో విజయవంతంగా అమలవుతున్న ఈ చట్టాన్ని త్వరలోనే రాష్ట్రమంతటా అమలు చేస్తామని చెప్పారు. జూన్ మూడు నుంచి 20 వరకు రాష్ట్రమంతటా నిర్వహించే మూడో దశ రెవెన్యూ సదస్సులకు ఇన్‌చార్జి మంత్రులు షెడ్యూల్ రూపొందించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వద్దని సీఎం కలెక్టర్లకు సూచించారు. ఈ నెలాఖరులోగా లబ్దిదారుల తుది జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

మిగితా 2వ పేజీలో

## జూన్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం

- ఐఎండీ

బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో

భారతీయ వాతావరణ శాఖ ఇవాళ కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా జూన్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదు కానున్నట్లు చెప్పింది. జూన్ నెలలో సుమారు 108 శాతం వర్షం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ పేర్కొన్నది. అయితే ఈ వర్షాకాలంలో దేశవ్యాప్తంగా 106 శాతం వర్షపాతం ఉంటుందని, సగటును 87 సెంటీమీటర్ల వర్షం కురవనున్నట్లు ఐఎండీ చెప్పింది. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్‌కు చెందిన కార్యదర్శి ఎం రవిచంద్రన్ ఇవాళ మీడియా సమావేశంలో మాట్లాడారు. వర్షాకాలానికి చెందిన కోర్ జోన్‌లో ఈసారి సాధారణం కన్నా ఎక్కువ ర్షం నమోదు అవుతుందన్నారు. మాన్‌సూన్ కోర్ జోన్‌లో మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒడిశా ప్రాంతాలు వస్తాయి. నైరుతి రుతుపవనాల సమయంలో ఈ ప్రాంతానికి ఎక్కువ శాతం వర్షం వస్తుంది. ఈ ప్రాంతంలోని వ్యవసాయం మొత్తం నైరుతి మీద ఆధారపడి ఉంటుంది. వాయువ్య భారతంలో ఈసారి సాధారణ స్థాయి వర్షం ఉండనున్నది. ఈశాన్యలో ఈసారి సాధారణం కన్నా తక్కువ వర్షం ఉంటుందని ఐఎండీ పేర్కొన్నది. సెంట్రల్‌తో పాటు దక్షిణ ద్వీపకల్ప భాగంలో సాధారణం కన్నా ఎక్కువ స్థాయిలో వర్షం పడనున్నట్లు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు.

## సరిహద్దుల్లో ఓ పోస్టుకు ‘సిందూర్’ పేరు..



బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈ నెల రెండో వారంలో పాకిస్థాన్‌లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో మెరుపుదాడులు చేసింది. ఏకంగా 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ నేపథ్యంలో భారత సైన్యం తెగువకు గుర్తుగా సాంబా సెక్టార్‌లోని ఓ పోస్టుకు ‘సిందూర్’ పేరు పెట్టాలని భారత సరిహద్దు భద్రతా దళం ప్రతిపాదించింది.మే 10న సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో అమరులైన మరో ఇద్దరి పేర్లను కూడా పరిశీలించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మే 10న పాక్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు బీఎస్ఎఫ్ జవాన్లు, మరో భారత సైనికుడు మరణించారని బీఎస్ఎఫ్ ఐజీ శశాంక్ ఆనంద్ తెలిపారు. ‘మే 10న మా పోస్టులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. బీఎస్ఎఫ్ దళాలు వాటిని సమర్థంగా ఎదుర్కొంటున్న క్రమంలో బృందంలోని బీఎస్ఎఫ్ సబ్-ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఇంతియాజ్, కానిస్టేబుల్ దీపక్ కుమార్ ప్రాణాలు కోల్పోయారు. కాబట్టి సరిహద్దులోని పోస్టులకు వారి పేర్లను పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం’ అని శశాంక్ చెప్పారు.ఆపరేషన్ సింధూర్ సమయంలో బీఎస్ఎఫ్ మహిళా సిబ్బంది ఎంతో తెగువతో ఫార్వర్డ్ పోస్టులపై పాక్‌తో పోరాడారని శశాంక్ ప్రశంసించారు. అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలో మహిళా బీఎస్ఎఫ్ కానిస్టేబుళ్లు పాక్ డ్రోన్‌లను సమర్థవంతంగా తిప్పి కొట్టారని తెలిపారు. మరోవైపు భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడంతో ఉగ్రవాదులు భారత్‌లో చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని.. పాక్ ఆక్రమిత కశ్మీర్ వెంబడి వారు చొరబడే అవకాశం ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నట్లు చెప్పారు. కాబట్టి భద్రతా దళాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## “నాట్ ఫౌండ్ సూటబుల్ ఇప్పుడు కొత్త మనువాదం

- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో



ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అర్హులైన అభ్యర్థులను ‘అర్హులు కాలేదు’ అని చెప్పి 60% రిజర్వు ప్రొఫెసర్ పోస్టులను ఖాళీగా ఉంచుతున్నారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు ఢిల్లీలోని డీయూఎస్యూకు చెందిన విద్యార్థులతో సమావేశం సందర్భంగా ఇలా వ్యాఖ్యానించారు. “నాట్ ఫౌండ్ సూటబుల్ అనేది ఇప్పుడు మనువాదం కొత్త రూపం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అర్హులైన అభ్యర్థులను ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా ప్రకటిస్తున్నారు. తద్వారా వారిని విద్య, రాజకీయం నుంచి దూరం చేస్తున్నారు. సమానత్వానికి సాధనంగా అంబేద్కర్ తీసుకొచ్చిన విద్య అనే ఆయుధాన్ని మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోంది. దిల్లీ విశ్వవిద్యాల యంలో ప్రొఫెసర్ల రిజర్వ్డ్ పోస్టులలో 60 శాతానికి పైగా, అసోసియేట్ ప్రొఫెసర్ల రిజర్వ్డ్ పోస్టులలో 30 శాతానికి పైగా ఖాళీలు ఉన్నాయి. వాటిని ఖాళీగా ఉంచారు. ఇక్కడే కాదు. ప్రతిచోటా అదే కుట్ర జరుగుతోంది. ఐఐటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి. ఎన్ఎఫ్ఎస్ పేరుతో కేంద్రం రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయానికి ద్రోహం చేస్తోంది.” అని అన్నారు.

రిజర్వేషన్లు పొందడం అనేది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కు అని రాహుల్ పేర్కొన్నారు. “నేను డీయూఎస్ యూ విద్యార్థులతో మాట్లాడాను. ఇప్పుడు మనమందరం కలిసి బీజేపీ, ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్ వ్యతిరేక చర్యలకు రాజ్యాంగ శక్తితో సమాధానం ఇద్దాం. హిందూత్వ ప్రాజెక్ట్ పునాదులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల చరిత్రను తుడిచివేయడమే. 90 శాతం చరిత్ర మన పుస్తకాలలో ఎందుకు లేదు? మన బుక్స్ లో 10 శాతం చరిత్ర మాత్రమే ఎందుకు ఉంది?. ఉదాహరణకు మన హిస్టరీ బుక్స్‌లో 3,000ఏళ్లుగా దళితులను అంటరానివారిగా చూశారని, వారిని గౌరవించలేదని, మన సమాజంలో వారికి స్థానం ఇవ్వలేదని ఎందుకు లేదు?.” అని రాహుల్ ప్రశ్నించారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో




జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపా లిటీలు, పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి అని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలి అన్నారు.

14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ గారి సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో జూన్ రెండవ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనా చారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాలలో జాతీయ పతాకంతో పాటు గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని అన్నారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని స్పష్టం చేశారు.



## మహిళ కారుణ్య నియామకం కలను నెరవేర్చిన సీఎం

**బలగం టీవి, హైదరాబాద్**

కారుణ్య నియామకం కోసం గత 19 ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఓ మహిళ కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు. హెూం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామక ఉత్తర్వులు ఇచ్చి ఆ కుటుంబంలో సంతోషం నింపారు. వరంగల్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ బి.భీమ్ సింగ్ సర్వీస్‌లో ఉండగా 24 సెప్టెంబర్ 1996లో ఎన్‌కౌంటర్‌లో మరణించారు. తండ్రి మరణం నేపథ్యంలో కారుణ్య నియామకం కోసం ఆయన కూతురు బి. రాజశ్రీ దరఖాస్తు చేసుకున్నారు. అయితే వివిధ సాంకేతిక కారణాలు చూపిస్తూ గత ప్రభుత్వాలు ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించాయి. రాజశ్రీ అనేక సార్లు ప్రభుత్వానికి విజప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. రాజశ్రీ సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన రేవంత్ రెడ్డి నిబంధనలు సడలించి ఉద్యోగం ఇవ్వాలని సీఎంఓ అధికారులకు సూచించారు. దాంతో హెూం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాజశ్రీ గారు తన కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే నాగరాజు గారితో వచ్చి ముఖ్యమంత్రి గారిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## డిప్యూటీ సీఎంతో త్రీమెన్ కమిటీ భేటీ

**బలగం టీవి, హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులతో నియమించిన త్రిసభ్య కమిటీ డిప్యూటీ సీఎం భట్టితో భేటీ అయింది. ఉద్యోగుల డిమాండ్లను, వారు లేవనెత్తిన అభ్యంతరాలు, సమస్యలను భట్టికి వివరించారు. సీసీఎల్‌ఏ నవీన్ మిట్టల్, పంచాయత్ రాజ్ సెక్రెటరీ లోకేష్ కుమార్, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్‌లు డిప్యూటీ సీఎం భట్టితో చర్చించారు. ఈ కమిటీ ఇటీవల ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశమై వారి సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించిన విషయం తెలిసిందే. కాగా, ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం, ఉద్యోగుల సమస్యల పరిష్కార సబ్ కమిటీ చైర్మన్ మల్లు భట్టి విక్రమార్కకు వివరించారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, అనువైన డిమాండ్లను కొద్దిసేపు చర్చించింది. ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్లపై రూపొందించిన నివేదికను అందించనున్నట్లు పేర్కొంది. ఇక ఈనెల 29న సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ సమావేశంలో వివరించాలని అధికారుల కమిటీకి డిప్యూటీ సీఎం సూచించారు.

### జూన్ 2 నుంచి

## రాజీవ్ యువ వికాసం పథకం మంజూరు పత్రాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో నిర్ణయించారు. సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం, జూన్ 15వ తేదీ తర్వాత ఎంపికైన యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 5 లక్షల మంది యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు భట్టి విక్రమార్క వివరించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలలోపు విలువ గల చిన్న యూనిట్లకు ప్రాధాన్యతనిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా యువత ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే కన్నుమూత

**బలగం టీవి, హైదరాబాద్**

వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మంగళవారం తెల్లవారు జామున 5.30 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. ఈ నెల 23వ తేదీన కడుపు నొప్పి రావడంతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. అన్నవాహిక ఇన్ఫెక్షన్‌తో నాలుగు రోజులుగా ఆస్పత్రిలోనే ఆయన చికిత్స పొందుతున్నారు. సోమవారం ఆయన్ను పరీక్షించిన వైద్యులు ఒకటి, రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని చెప్పారు. అయితే అకస్మాత్తుగా మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆస్పత్రిలోనే ఆయన మృతి చెందారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత వైరా నియోజకవర్గానికి తొలి ఎమ్మెల్యేగా పని చేసిన మదన్‌లాల్.. నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారు. నియోజకవర్గంలో తన అనుచరులకు అండగా ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారానికి ప్రయత్నించేవారు.

వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీఆర్ఎస్ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మదన్ లాల్ మృతి వైరా నియోజకవర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.మదన్‌లాల్ స్వగ్రామం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం ఈర్లపూడిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు.

# త్వరలో శిల్ప లేఔట్ ఫేజ్ -2 ఫ్లైఓవర్ ప్రారంభం

**బలగం టీవి, హైదరాబాద్**



ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొండాపూర్ ఫ్లైఓవర్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుండి కొండాపూర్‌కు వెళ్లే అత్యాధునిక మల్టీ-లెవెల్ ఫ్లైఓవర్ నిర్మాణం దాదాపు పూర్తయింది. ఈ ఫ్లై ఓవర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ మొదటి వారంలో ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుంది, ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది.

ఈ ఫ్లైఓవర్‌ను రూ.178 కోట్ల వ్యయంతో స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఆర్‌డీపీ) కింద నిర్మించారు. 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్లతో ఇది అందుబాటులోకి రానుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఇప్పటికే ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన మూడవ స్థాయి నిర్మాణం. కింద గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్, దానిపై శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉండగా, ఇప్పుడు దానికి పైన ఫేజ్ 2 ఫ్లైఓవర్ నిర్మించారు.

గచ్చిబౌలి జంక్షన్ వద్ద తీవ్రమైన ట్రాఫిక్ సమస్యను ఈ ఫ్లైఓవర్ చాలా వరకు తగ్గిస్తుంది. ఓఆర్ఆర్ నుండి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుంది.ప్రయాణ సమయం ఆదాతో పాటు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా వేగంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.

కొండాపూర్ ప్రాంతం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్, అక్కడి నుండి కొండాపూర్ ప్రాంతాలకు వెళ్ళేందుకు గచ్చిబౌలీ వద్ద ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లి వెసులుబాటు కలదు.

### తుది దశకు చేరుకున్న పనులు

జీహెచ్ఎంసీ అధికారులు ఈ ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేశారు. గతంలో కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయినప్పటికీ, పనులు ప్రస్తుతం తుది దశలో ఉన్నాయి. మే నెలాఖరులోగా పనులు పూర్తి చేసి, మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు చెకచెకా పనులు జరుగుతున్నాయి. ఈ ఫ్లైఓవర్ ప్రారంభం హైదరాబాద్ మౌలిక సదుపాయాల అభివద్ధిలో ఒక ముఖ్యమైన అడుగు అవుతుంది. ఈ ఫ్లై ఓవర్‌ను పూర్తి చేయడానికి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పలు సార్లు పర్యటన చేసి వేగవంతంగా పూర్తి చేయుటకు ప్రాజెక్టు ఇంజనీర్లను ఆదేశించారు.

ఎస్.ఆర్.డీ.పీ ద్వారా హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీఠ వేసిన నేపథ్యంలో ఈ ప్రాజెక్టు ద్వారా 23వ ఫ్లై ఓవర్ అందుబాటులోకి రానున్నది. ఎస్.ఆర్.డీ.పీ ద్వారా చేపట్టినా ఫ్లై ఓవర్ లు నగరంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా నేరుగా నిర్దేశించిన సమయంలో గమ్య స్థానానికి చేరుకోవచ్చు. సి.ఆర్.ఎం.పి ద్వారా, ఎస్.ఆర్.డీ.పీ ద్వారా చేపట్టిన పనులు పూర్తి కావడంతో గతంలో కంటే ఎక్కువ వేగంగా వెళ్లేందుకు స్పీడ్ పెంచడం జరిగింది. ఎస్.ఆర్.డీ.పీ ద్వారా చేపట్టిన మొత్తం 42 పనులలో ఈ ఫ్లై ఓవర్ తో 37 పనులు పూర్తి అయ్యాయి. ఫలక్నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జి ,శాస్త్రి పురం ఆర్.ఒ బి పనులు రైల్వే పోర్షన్ రెండు మూడునెలలు లో పూర్తి చేయాలని టార్గెట్ నిర్ణయించి కమిషనర్ ఆర్.వి కర్ణన్ రైల్వే అధికారులను కోరారు. వారికి జులై నెల చివరి వరకు ఫలక్ నూమా ఆర్.ఓ.బి, ఆగస్టు నెల చివరి వరకు శాస్త్రిపురం ఆర్.ఓ.బి పనులను పూర్తిచేయాలని కమిషనర్ టార్గెట్ పెట్టారు. ఈ రెండు ఆర్.ఓ.బి లు పూర్తయితే ఎస్.ఆర్.డి.పి పనులు 39 పనులు పుటవుతాయి.. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనదారులు వెళ్లవచ్చు.

### హెచ్ సిటీ అభివృద్ధి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు మౌలిక సదుపాయాలకు పెద్ద పీఠ వేశారు. గతంలో జీహెచ్ఎంసీకి ఇచ్చిన హామీ మేరకు నగర అభివద్ధికి నిధులను మంజూరు చేసి జిహెచ్ఎంసీకి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు. నగర అభివద్ధికి హెచ్ సిటీ ద్వారా రూ. 7032 కోట్ల వ్యయంతో 58 పనులు చేపట్టనున్నారు. అందులో 28 ఫ్లైఓవర్లు, 13 అండర్ పాస్ లు, ఆర్.ఓ.బి లు 4, రైల్వే అండర్ బ్రిడ్జి 03, రోడ్డు వెడల్పు 10 పనులను చేపట్టేందుకు ప్రతిపాదించారు. ఈ పనులను టెండర్ దశ పూర్తిచేసి అగ్రిమెంట్ దశలో కలవు. ఈ పనులను కొన్ని జూన్ మాసంలో ప్రారంభమయ్యే అవకాశం కలదు.

# అధికార యంత్రాంగాన్ని పరుగెత్తించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

తహసీల్దార్, ఎంపీడీవో, కార్మిక అధికారి, స్వయం సహాయక సంఘం సభ్యులతో మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలని, జీహెచ్ఎంసీ , పోలీస్, హైడ్రా , ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు నగరంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాల్లో ఎప్పటికప్పుడు వర్షాల పరిస్థితిని సమీక్షించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ముందుస్తు వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంటుందని ముఖ్యమంత్రి గారు వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రధానంగా ఏజెన్సీ ఏరియాలు, అటవీ ప్రాంతాలున్న జిల్లాల కలెక్టర్లు ప్రజారోగ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. పొరుగు రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు కూడా నమోదవుతున్నాయని, అన్ని జిల్లాల్లోనూ సీజన్‌కు అనుగుణంగా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# హైకోర్టుకు కొత్తగా ముగ్గురు జడ్జీలు

(మొదటి పేజీ తరువాయి)

పంజాబ్-హర్యానా హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమన్ శ్యామ్‌ను బాంబే హైకోర్టుకు, పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మ రాజస్థాన్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ చౌదరి ఢిల్లీ హైకోర్టుకు, కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ కర్నాటక హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ మధ్యప్రదేశ్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా ఢిల్లీ హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్ బాంబే హైకోర్టుకు, పంజాబ్-హరియానా హైకోర్టు న్యాయమూర్తి సుధీర్ సింగ్ పట్నా హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అరుణ్ కుమార్‌ను ఢిల్లీ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జయంత్ బెనర్జీ కర్నాటక హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

## పిడుగుపాటుకు యువకుడి మృతి

**బలగం టీవీ, సిరిసిల్ల**

పిడుగుపాటుకు ఓ యువకుడు మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలకు ప్రకారం వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన గొర్లకాపరి దాసరి లక్ష్మణ్ (26) ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామ శివారులో గొర్లను మేపుతుండగా, లక్ష్మణ్ తలపైన పిడుగు పడడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





## గాయపడ్డ బీ ఆర్ ఎస్ నాయకులను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి..

**బలగం టీవీ, సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీసు వద్ద జరిగిన పోలీసుల లాఠీఛార్జ్ లో గాయపడిన బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ జిందం చక్రపాణి, మాజీ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ %డ% సబ్బని హరీష్ లను వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించినారు. ఇక్కడ మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు,మ్యాన రవి, ఎలుక వెంకటేశం, కొండ శంకర్, బండారి శ్యామ్, ముత్త మహేష్, సత్తార్ మరియు కోడం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మొద్దు.. ఎవరికి రూపాయి ఇవ్వద్దు

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాంలి**

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, వేములవాడ**



దళారులను నమ్మి,ఎవరికి రూపాయి ఇవ్వద్దని, నియోజవర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్అన్నారు. మంగళవారం రెండో విడత క్రింద వేములవాడ అర్బన్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు 370 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులను అగ్రహారం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో విప్ అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామనిఆన్నారు. వేములవాడ నియోజకవర్గం లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అదనంగా ఇవ్వాలని కోరానని దీంతో ఆయన వెంటనే స్పందించి 1750 మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారని అన్నారు.నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం త్వరితగతిన ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందనిఅన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదనిఆ న్నారు.

### 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలంలో 370 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందనిఆన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని అన్నారు.

### నిర్మాణాలకు ఇసుక ఉచితం

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని అన్నారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళను హత్య కేసులో ఇద్దరు అరెస్ట్..

- **పాత నేరస్థులు తరచు నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు..**
- **ఎస్పీ మహేష్ బి.గితే**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**



భూ వివాదంలో మహిళను హత్య చేసిన మనోజ్, హత్య చేయాలని ప్రోత్సహించిన మనోజ్ తల్లి మోహినవ్వా ను అరెస్టు చేసి, రిమాండ్ కి తరలించినామని ఎస్పి మహేష్ బి.గితే మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన బొల్లు మల్లవ్వ(57)కి,బొల్లు మనోజ్ కి గత కొంత కాలంగా భూమి విషయంలో గొడవలు జరుగుతుండేవని అన్నారు.ఎలాగైనా బొల్లు మల్లవ్వ ను అడ్డు తొలగించాలని, ఉద్దేశ్యంతో మనోజ్,తల్లి మోహినవ్వా ప్రోత్సాహంతో హత్య చేయాలనుకున్నాడు. సోమవారం మల్లవ్వ వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్తుండగా మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద కొబ్బరి బొండాలు కొట్టే కత్తితో బొల్లు మల్లవ్వ పై అతను దాడి చేసి, హత్య చేశాడని అన్నారు. హత్య చేసిన అనంతరం మనోజ్ చందుర్తి పోలీస్ స్టేషన్లో లొంగిపోగా, చందుర్తి పోలీసులు హత్య చేసిన బొల్లు మనోజ్ తో పాటు, అతన్ని ప్రోత్సాహించిన తల్లి మోహినవ్వా లపై కేసు నమోదు చేసి, వారి వద్ద నుండి హత్య కు ఉపయోగించిన కత్తి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు.

2023 సం.లో హత్య కేసులో, దొంగతనం,బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందుతుడిగా ఉన్న మనోజ్ను గతంలో రెండు కేసులల్లో జువైనల్ హోమ్ కి, రెండు కేసులలో రిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.పై కేసులు కోర్టులో ట్రయల్ నందు ఉన్నందున కోర్టు మానిటరింగ్ సిస్టం బలోపేతం చేసే తరచు రివ్యూ చేస్తూ నింధితునికి శిక్షలు పడే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు.పలు కేసులల్లో నిందుతుడిగా ఉండి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మనోజ్ పై 2024 సంవత్సరంలో రౌడి షీట్ ఓపెన్ చేసి,నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పాత కేసులల్లో నిందితులుగా ఉండి తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయాభ్రాంతులకు గురి చేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు అని అన్నారు. జిల్లాలో రౌడి షీటర్స్ పై నిరంతరం నిఘా కఠినతరం చేయడం జరుగుతుందని తెలిపారు.



## కాంగ్రెస్ నాయకులు క్యాంప్ ఆఫీస్ వద్ద రాద్ధాంతం సరైంది కాదు..

**-సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడుని పరామర్శించిన చల్మెడ**

**బలగం టీవీ, సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన తోపులాట, పోలీసుల లాఠీచార్జిలో గాయపడిన సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణిని మంగళవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు వచ్చి ఇష్టం వచ్చినట్లు రాద్ధాంతం చేయడం, వారిని అడ్డుకునే ప్రయత్నంలో పోలీసులు బిఆర్ఎస్ నాయకుల పై లాఠీచార్జ్ చేయడం సరైంది కాదన్నారు. పోలీసులు తప్పు చేసినవారిని అడ్డుకోవాల్సింది పోయి,అడ్డుకున్న వారిపై లాఠీ చార్జ్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇక్కడ బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, సీనియర్ నాయకులు చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, రాఘవరెడ్డి, ప్రభాకర్ రావు, సత్తార్ తదితరులు ఉన్నారు.

# వైద్యారోగ్య శాఖలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

- **జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో వైద్యారోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ఇది వరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా, ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికన 4 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు గానూ 1 అభ్యర్థి, కాంట్రాక్టు ప్రాతిపదికన 1 ల్యాబ్ మేనేజర్ పోస్టులకు గానూ 6 అభ్యర్థులు, 5 ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు గానూ 11 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. ఈ ఇంటర్వ్యూలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, యువత క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో బావుసాయిపేట మాజీ సర్పంచ్ కేంద గంగాధర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించగా, ఈ టోర్నీకి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై టోర్నమెంట్ ను వీక్షించారు. టోర్నీలో గెలుపొందిన మొదటి విజేత ఫ్రంట్ లైన్ వారియర్స్, రన్నరప్ బహుమతి సుప్రీమ్ స్పాటన్స్ కు బహుమతి అందజేశారు. అనంతరం చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. ఆటలో గెలుపు ఓటమి సహజమేనని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించిన నిర్వాహకులు గంగాధర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్లు భూమరెడ్డి, కాశవేని మహేష్, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు గోపు పరశురాములు, మంతెన సంతోష్, వంశీ, లక్ష్మణ్, మహేందర్, మల్లేశం, శ్రీనివాస్, కాదాసు సంతోష్, జీవన్ గౌడ్, చెకుట మల్లేశం, శివతేజ, తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిఫయర్-1లోకి ఆర్సీబీ

- లక్నో సూపర్ జాయింట్స్‌పై 6 వికెట్ల తేడాతో బెంగళూర్ విజయం
- పంత్ సెంచరీ వృథా
- ప్లే ఆఫ్స్‌లో పంజాబ్‌తో తలపడనున్న ఆర్సీబీ





**బలగం టీవి, హైదరాబాద్**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క్వాలిఫయర్-1కు దూసుకెళ్లింది. లీగ్ స్టేజ్‌లో చివరి మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. 228 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో నెగ్గింది. కేవలం 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో జితేష్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆర్‌సీబీ విజయాన్నందుకుంది. దాంతో అంతకుముందు రిషభ్ పంత్ చేసిన శతకం వృథా అయ్యింది.

ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 227 పరుగుల భారీ స్కోర్ చేసింది. రిషభ్ పంత్(61 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్స్‌లతో 118 నాటౌట్) విధ్వంసకర శతకంతో చెలరేగగా.. మిచెల్ మార్ష్(37 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 155 పరుగులు జోడించారు. ఆర్‌సీబీ బౌలర్లలో నువాన్ తుషార, భువనేశ్వర్ కుమార్, రొమారియో షెపర్డ్ చెరో వికెట్ తీసారు.

అనంతరం ఆర్‌సీబీ 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 230 పరుగులు చేసి గెలుపొందింది. విరాట్ కోహ్లి(30 బంతుల్లో 10 ఫోర్లతో 54), జితేశ్ శర్మ(33 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 85 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించగా.. ఫిల్ సాల్ట్(19 బంతుల్లో 6 ఫోర్లతో 30), మయాంక్ అగర్వాల్(23 బంతుల్లో 5 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. లక్నో బౌలర్లలో విల్ ఓరూర్కీ రెండు వికెట్లు తీయగా.. ఆకాశ్ సింగ్, ఆవేశ్ ఖాన్ చెరో వికెట్ తీసారు. ఐపీఎల్ చరిత్రలోనే ఆర్‌సీబీకి ఇది అతిపెద్ద ఛేజింగ్.




## ఐపీఎల్ ఫైనల్‌కు త్రివిధ దళాధిపతులకు బీసీసీఐ ఆహ్వానం

**బలగం టీవి, హైదరాబాద్**

ఆపరేషన్ సిందూర్ సమయంలో వీరోచితంగా పోరాడిన భారత సాయుధ దళాలకు బీసీసీఐ ప్రత్యేక నివాళులు ఇవ్వనుంది. జూన్ 3న అహ్మదాబాద్‌లో జరిగే ఐపీఎల్ ఫైనల్‌కు భారత సాయుధ దళాల ముగ్గురు సర్వీసుల అధిపతులను ఆహ్వానించినట్లు బీసీసీఐ మంగళవారం (మే 27, 2025) తెలిపింది. జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి నావల్ చీఫ్‌గా ఉన్నారు. ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ఎయిర్ స్టాఫ్ చీఫ్‌గా ఉన్నారు. "ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం పురస్కరించుకొని అహ్మదాబాద్‌లో జరిగే ఐపీఎల్ ఫైనల్‌కు భారత సాయుధ దళాల అధిపతులు, ఉన్నత స్థాయి అధికారులు, సైనికులందరికీ మేము ఆహ్వానం పంపాము" అని బీసీసీఐ సెక్రటరీ సైకియా తెలిపారు. దేశ సాయుధ దళాల "ధైర్యం, నిస్వార్థ సేవ"కు బీసీసీఐ సెల్యూట్ చేస్తుందని శ్రీ సైకియా అన్నారు.

# ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో భారత్ బోణీ

**బలగం టీవి, హైదరాబాద్**



ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో భారత్ బోణీ కొట్టింది. దక్షిణా కొరియాలోని గుమీ వేదికగా జరుగుతున్నఈ టోర్నమెంట్ తొలి రోజే అథ్లెటిక్స్‌లో గుల్వీర్ సింగ్ స్వర్ణ పతకంతో మెరిశాడు. పురుషుల 10 వేల పరుగులో అగ్రస్థానంలో నిలిచిన గుల్వీర్ పసిడితో దేశం గర్వపడేలా చేశాడు. దాంతో, ఈ పోటీల్లో తొలి గోల్డ్ మెడల్ సాధించిన దేశంగా భారత్ నిలవగా.. స్వర్ణం గెలుపొందిన మూడో భారతీయుడిగా రికార్డు నెలకొల్పాడీ అథ్లెట్. ఇక 29 కిలోమీటర్ల రేస్ వాక్‌లో భారత అథ్లెట్ సెర్విన్ సెబాస్టియన్ కాంస్యంతో గర్జించాడు. నాలుగో స్థానంలో నిలిచిన సవాన్ బర్వాల్ కొద్దిలో పతకం చేజార్చుకున్నాడు. అయితే.. మహిళా అథ్లెట్లు మాత్రం విఫలమయ్యారు. ఆసియా క్రీడల్లో పసిడి పతకం గెలుపొందిన జావెలిన్ త్రోయర్ అన్ను రాణి నాలుగో స్థానంతో నిరాశపరిచింది. మంగళవారం ఆసియా ఛాంపియన్‌షిప్స్ ఆరంభం కాగా.. రేస్ వాకర్ సెర్విన్ సెబాస్టియన్ తొలి పతకం అందించాడు. గంట 21 నిమిషాల 13.60 సెకన్ల వ్యవధిలో లక్ష్యాన్ని చేరకున్న సెర్విన్ కంచు మోత మోగించాడు. అనంతరం జరిగిన 10 వేల మారథాన్‌లో గుల్వీర్ సింగ్ అలుపెరగకుండా పరుగెత్తి గోల్డ్ మెడల్ కొల్లగొట్టాడు. ఈ ఏడాది ఆరంభంలో జాతీయ రికార్డు బద్దలు కొట్టిన ఈ రన్నర్.. ఉత్కంఠ రేపిన ఫైనల్లో ప్రత్యర్థులకు షాకిచ్చాడు.తద్వారా ఈ టోర్నీ..10 వేల పరుగులో స్వర్ణం సాధించిన మూడో భారతీయుడిగా గుల్వీర్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు హరి చంద్(1975), జీ. లక్ష్మణన్(2017)లు ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పసిడితో పోడియం మీద భారత పతాకాన్ని రెపరెపలాడించారు.





## సింగపూర్ ఓపెన్‌లో రెండో రౌండ్‌కు పీవీ సింధు, హెచ్‌ఎస్ ప్రణయ్

**బలగం టీవి, హైదరాబాద్**

ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు, భారత ఆటగాడు హెచ్‌ఎస్ ప్రణయ్, మంగళవారం జరిగిన సింగపూర్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్‌కు మిశ్రమ మొదటి రోజులో కొన్ని ఉజ్వల విజయాలను అందించారు. పీవీ సింధు తన తొలి రౌండ్‌లో కెనడాకు చెందిన వెన్ యూ జాంగ్‌పై సులభంగా గెలుపొందింది. ఆమె 21-14, 21-9తో కేవలం 31 నిమిషాల్లో మ్యాచ్ ముగించింది. రెండవ రౌండ్‌లో ఆమెకు టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, ప్రస్తుత ప్రపంచ నెం.5 అయిన చైనా క్రీడాకారిణి చెన్ యు ఫెయి ఎదుర్కొంటుంది.

ఇక పురుషుల విభాగంలో ప్రస్తుత ప్రపంచ నెం.34గా ఉన్న హెచ్‌ఎస్ ప్రణయ్, డెన్మార్క్‌కు చెందిన ఉన్నత ర్యాంకింగ్ కలిగిన రాస్మస్ జెమ్‌కేపై మూడుసెట్ల కఠిన పోరులో 19-21, 21-16, 21-14తో విజయం సాధించాడు. తదుపరి రౌండ్‌లో ప్రణయ్ ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టోవ్ పోపోవ్‌తో తలపడతాడు.

### ఇతర భారత ఆటగాళ్లకు నిరాశ

ఇతర భారత ఆటగాళ్లకు మాత్రం ఇది ఓ నిరాశతో నిండిన రోజు అయ్యింది. మాల్విక బాన్సోడ్, అన్మోల్ ఖర్బ్, ప్రియాంశు రాజావత్, కిరణ్ జార్జ్ మొదటి రౌండ్‌లోనే ఓడిపోయారు. మాల్విక బాన్సోడ్ తొలి గేమ్ గెలిచినా, తర్వాతి రెండు గేమ్స్‌లో తేలిపోవడంతో థైలాండ్‌కు చెందిన ఎనిమిదవ సీడ్ సుపనిదా కటెథాంగ్ చేతిలో 21-14, 18-21, 11-21తో ఓడింది. ప్రియాంశు రాజావత్ కూడా జపాన్‌కు చెందిన ఏడవ సీడ్ కోడై నరౌకాతో 21-14, 10-21, 14-21తో పోటీచేసి ఓడిపోయాడు. అన్మోల్ ఖర్బ్ ధైర్యంగా ఆడినా, చైనా స్టార్ చెన్ యు ఫెయి చేతిలో 11-21, 22-24తో ఓడిపోయింది. కిరణ్ జార్జ్, ఈ సంవత్సరం ఇండియా ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి వెళ్లినప్పటికీ, చైనాకు చెందిన వెంగ్ హాంగ్ యాంగ్ చేతిలో 19-21, 17-21తో ఓటమి పాలయ్యాడు. పురుషుల సింగిల్స్‌లో ఆడిన ఆర్. శాంతోష్ రామ్రాజ్ కూడా దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గా యూన్ చేతిలో 14-21, 8-21తో పరాజయాన్ని చవిచూశాడు.


మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిలా, తనిషా క్రాస్టో జంట చైనా జంట చెంగ్ జింగ్, జాంగ్ చి చేతిలో 18-21, 13-21తో ఓడిపోయింది. అదే విధంగా ఆశిత్ సూర్యా, అమృత పర్ముతేష్ జపాన్ జంట యుచి శిమోగామి, సయాకా హెుబరాతో 11-21, 17-21తో ఓటమిపాలయ్యారు. మహిళల డబుల్స్‌లో కావిప్రియ సెల్వం, సిమ్రన్ సింగ్ జంట దక్షిణ కొరియా జంట బేక్ హా నా, లీ సో హీ చేతిలో 4-21, 9-21తో ఓడిపోయారు.



## కన్నప్ప' నుంచి శ్రీ కాళహస్తి లిరికల్ వీడియో సాంగ్ ప్రోమో విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**

మంచు విష్ణు ప్రధాన పాత్రలో బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కన్నప్ప'. ఈ సినిమా జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే.ఈ మూవీ ద్వారా మోహన్ బాబు మనవరాళ్లు, విష్ణు కూతుళ్లు అరియానా, వివియానా కూడా తెరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వారి తాలూకు పోస్టర్లను చిత్రం యూనిట్ విడుదల చేసింది. ఇక, ఈ ఇద్దరు సిస్టర్ల గురించి ఇటీవల మోహన్ బాబు ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో భాగంగా ఈ సోదరిమణులు శ్రీ కాళహస్తి స్థలపురాణాన్ని వివరించే లిరికల్ వీడియోను మే 28న విడుదల చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా తాజాగా శ్రీ కాళహస్తి లిరికల్ వీడియో సాంగ్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో బుధవారం ఈ పాట విడుదల కానుంది.



## విజయ్ ఆంటోనీ 'మార్గన్' ట్రైలర్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**

తమిళ నటుడు విజయ్ ఆంటోనీ నటించిన తాజా చిత్రం మార్గన్ . ఈ సినిమాకు లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తుండగా.. విజయ్ ఆంటోనీ ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోనీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. ఒక సైకో స్విమ్మర్ అమ్మాయిలకు ఒక వింత డ్రగ్‌ను ఇచ్చి హత్య చేస్తుంటాడు. ఈ డ్రగ్ ప్రభావం వల్ల వారి శరీరాలు నల్లగా మారి ప్రాణాలు కోల్పోతాయి. అయితే ఈ కేసును దర్యాప్తు చేసే పోలీస్ అధికారి పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించనున్నారు. దర్యాప్తులో భాగంగా అతను కూడా ఈ డ్రగ్ బారిన పడి, అతని శరీరంలో సగం నల్లగా మారడం ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఈ హత్యల వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి, హంతకుడిని విజయ్ ఆంటోనీ ఎలా పట్టుకుంటాడనేది సినిమా ప్రధాన కథాంశం. ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## '3 రోజెస్' సీజన్ 2 టీజర్

**బలగం టీవి, హైదరాబాద్**

ఆహాలో వచ్చిన 3 రోజెస్ వెబ్ సిరీస్ ఎంత వినోదం పంచిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తాజాగా 3 రోజెస్ సీజన్2 కు సంబంధించిన ఓ టీజర్ ను రిలీజ్ చేస్తూ టీమ్ స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోన్న డైలాగులతో ఈ టీజర్ నవ్వులు పూయి స్తుంది. కొన్నాళ్లుగా సినిమాలతో అలరిస్తోన్న సత్య.. ఇప్పుడు ఓటీటీలోనూ వినోదాన్ని పంచడానికి సిద్ధమయ్యారు